B.K. YADAV FOUNDATION
ONE PERSON CAN MAKE DIFFERENCE

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

మంగళవారం,
సెప్టెంబరు 2, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## ఉమ్మడిగా ముందుకెళ్దాం

- ప్రపంచ శాంతి, సుస్థిరతకు
- భారత్-రష్యా సంబంధాలే మూలస్తంభం
- ప్రధానమంత్రి మోదీ ఉద్ఘాటన
- చైనాలోని తియాంజిన్‌లో రష్యా అధినేత పుతిన్‌తో భేటీ
- ద్వైపాక్షిక అంశాలపై ఇరువురు నేతల చర్చలు

తియాంజిన్: ప్రాంతీయ, అంతర్జాతీయ శాంతి, సుస్థిరతలకు భారత్%-%రష్యా సంబంధాలే మూలస్తంభమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టంచేశారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సైతం రెండు దేశాలు భుజం భుజం కలిపి పనిచేస్తాయని, ఉమ్మడిగా ముందుకెళ్తాయని అన్నారు. చైనాలోని తియాంజిన్‌లో షాంఘై సహకార సంస్థ(ఎస్సీఓ) సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ సోమవారం రష్యా అధినేత పుతిన్‌తో సమావేశమయ్యారు. ద్వైపాక్షిక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఆర్థికం, ఇంధనం, ఎరువులు, వాణిజ్యం, అంతరిక్షం, సాంస్కృతిక, భద్రత



## హైడ్రోజన్ బాంబు త్వరలో పేలుస్తా!: రాహుల్ గాంధీ

ఓట్ల చోరీపై మరిన్ని నిజాలు బయటపెడతా

'ఓటర్ అధికార్ యాత్ర' ముగింపు సభలో రాహుల్

పాట్నా: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ సంచలన ప్రకటన చేశారు. దేశంలో జరుగుతున్న ఓట్ల చోరీపై ఇప్పటికే అణుబాంబు పేల్చానని, త్వరలో హైడ్రోజన్ బాంబు పేలుస్తానని పేర్కొన్నారు. ఓట్ల దొంగతనంపై

2లో



2లో

## అన్నమయ్య... ఇక అంతేనయ్యా!: షర్మిల

- గత వైసీపీ ప్రభుత్వం, ప్రస్తుత కూటమి సర్కారుపై షర్మిల ఫైర్
- అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లయినా పట్టించుకోలేదని విమర్శలు
- జగన్ రూ.800 కోట్లతో, చంద్రబాబు రూ.340 కోట్లతో హామీలిచ్చి మోసం చేశారని ఆరోపణ

### హరీశ్‌రావు, సంతోష్‌రావు

## అవినీతి అనకొండలు

- ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు
- కాళేశ్వరం అంశంలో హరీశ్, సంతోష్‌రావుల పాత్ర
- మెఘా కృష్ణారెడ్డి పాత్ర కూడా ఉంది.. వారి వెనుక సీఎం రేవంత్ ఉన్నారు..
- వారిని కాపాడుతూ కేసీఆర్‌ను బద్నాం చేస్తున్నారు
- నాన్నపై సీబీఐ ఎంక్వైరీ పడిన తర్వాత పార్టీ ఉంటే ఎంత? పోతే ఎంత?



హైదరాబాద్: పార్టీ అధినేత పక్కన ఉంటూ ఆయన పేరు చెప్పుకుని అనేక రకాలుగా లబ్ధి పొందిన వారు చేసిన చెత్త పనుల వల్లే కేసీఆర్‌కు అవినీతి మరక అంటిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. కాళేశ్వరం అంశంలో కేసీఆర్‌కు అవినీతి మరక అంటడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు, మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌రావుతో పాటు కాంట్రాక్టర్ మెఘా కృష్ణారెడ్డి పాత్ర ఉందంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిలో మేజర్ పాత్ర ఉన్నందునే ఐదేళ్ల పాటు నీటి పారుదల శాఖ మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావును రెండోసారి ఏర్పడిన

## కాళేశ్వరం ప్రాజెక్టును మూసేసే కుట్ర



- గోదావరి జలాలను ఆంధ్రాకు తరలించే పన్నాగం
- మోదీ, చంద్రబాబుతో కలిసి రేవంత్ కుతంత్రాలు: కేటీఆర్

2లో

### అభివృద్ధి ఎవరిదో..

## విధ్వంసం ఎవరిదో చర్చిద్దాం

### వైసీపీకి చంద్రబాబు సవాల్.. అదో ఫేక్ పార్టీ అని ధ్వజం

- సూపర్‌సిక్స్ పథకాల నుంచి ప్రాజెక్టుల దాకా..
- బాబాయ్ హత్య, దళిత డ్రైవర్ శవం డోర్ డెలివరీ కోడికత్తి డ్రామా, గులకరాయి ఎపిసోడ్ వరకూ
- వీటన్నిటిపైనా మాట్లాడదాం సిద్ధమా?
- నాడు సిద్ధం సిద్ధం అని ఎగిరిపడ్డారు కదా!
- అసెంబ్లీకి రాకుండా తప్పుడు ప్రచారాలా?
- వచ్చే ఎన్నికల్లోనూ ఎన్డీఏదే గెలుపు



రాయచోటి:"మీకు ధైర్యం ఉంటే.. చిత్తశుద్ధి ఉంటే.. మీ 11 మంది ఎమ్మెల్యేలూ అసెంబ్లీకి రండి.. పింఛన్లు సహా ఏ అంశంపైనైనా చర్చిద్దాం. నాడు సిద్ధం సిద్ధం అని ఎగిరిపడ్డారు కదా! నేడు సూటిగా అడుగుతున్నా.. అసెంబ్లీకి సిద్ధమా? ఎవరిది సంక్షోభ పాలనో? ఎవరిది సంక్షేమ రాజ్యమో తేల్చేద్దాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీకి సవాల్ విసిరారు. ఎవరిది విధ్వంసమో ఎవరిది అభివృద్ధి పాలనో. శాసనసభ సాక్షిగా తేల్చేద్దామన్నారు. సూపర్ సిక్స్ పథకాల నుంచి సాగునీటి ప్రాజెక్టుల వరకూ, పెట్టుబడుల నుంచి పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల వరకూ, బాబాయ్ హత్య నుంచి దళిత డ్రైవర్ శవం డోర్ డెలివరీ దాకా, కోడికత్తి డ్రామా నుంచి గులకరాయి ఎపిసోడ్ వరకు చర్చిద్దామని సవాల్ చేశారు. సభకు రాకుండా.. ఫేక్ మీడియాతో తప్పుడు ప్రచారాలు చేస్తామంటే మాత్రం కుదరదన్నారు. 'పేదలకు సేవ' కార్యక్రమంలో భాగంగా సోమవారం అన్నమయ్య జిల్లా రాజంపేటలో ఆయన పర్యటించారు. తొలుత ములక్కాయలపల్లె వెళ్లి అనారోగ్యంతో 14 ఏళ్లుగా మంచంపైనే జీవనం సాగిస్తున్న మహిళకు రూ.15 వేలు వికలాంగ పింఛను అందజేశారు. తర్వాత బోయనపల్లెలో రజకులతో మాట్లాడారు. అనంతరం తాళ్లపాకలో ఏర్పాటుచేసిన ప్రజావేదికలో మాట్లాడారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో ముచ్చటించారు.



## ఏ సవాల్‌కైనా సిద్ధం

### ఆ భావజాలం నచ్చకపోతే వాదించి గెలవాలి కానీ.. దాడి చేసి అంతం చేస్తామంటే కుదరదు

- ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి తెలుగు బిడ్డ
- ఆయన విజయం కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలు కృషి చేయాలి
- సుదర్శన్‌రెడ్డి అభినందన కార్యక్రమంలో సీఎం రేవంత్

హైదరాబాద్, నక్సలిజం అనేది ఒక భావజాల(ఫిలాసఫీ)మని, అది నచ్చనప్పుడు వాదించి గెలవాలే తప్ప దాడి చేసి, అంతం చేస్తానంటే కుదరదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇండియా కూటమి తరఫున బరిలో ఉన్న ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డి నక్సలైట్ అంటూ ఓ జాతీయ నాయకుడు మాట్లాడుతున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. సోమవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీపీఐ అగ్రనేత నారాయణ, సీపీఎం

# దేవరకొండలో యూరియా బస్తాల కోసం రైతుల నిరీక్షణ

**యూరియా బస్తా పై అధిక ధరల భారం.. వ్యవసాయ శాఖ అధికారి సమక్షంలోనే అధిక ధరలు**

**చోద్యం చూస్తున్న సంబంధిత వ్యవసాయ శాఖ అధికారి**

**తిండి తిప్పలు మానేసి యూరియా బస్తా కోసం రైతుల నిరీక్షణ**

**తమ గోడును పట్టించుకునే వారే లేరా అని ప్రశ్నిస్తున్న రైతులు**

**గోడకే పరిమితమైన అధిక ధరల నియంత్రణ నోటీసు బోర్డు**







దేవరకొండ సెప్టెంబర్ 01 వార్త మిర్రర్: దేవరకొండ మండల వ్యాప్తంగా యూరియా కోసం రైతులు సొసైటీ వద్ద పడిగాపులు రైతులు యూరియా కోసం యుద్ధమే చేయాల్సిన పరిస్థితి ప్రస్తుతం వచ్చింది. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురవడంతో ఒక్కసారిగా పంటల సాగు రూపొందింది. ఇదే సమయంలో రైతులకు కావాల్సిన రసాయనిక ఎరువుల కొరత ఏర్పడడం పాటు ప్రస్తుతం వరి పంటకు కావాల్సిన యూరియా కోసం రైతులు యూరియా షాపుల వద్ద సొసైటీ సెంటర్లో వద్ద పడి కాపులు కాస్తున్నారు. దేవరకొండ మండల కేంద్రంలోనీ పరిసర ప్రాంతాల రైతులు యూరియా కోసం వారి వ్యవసాయ పనులను వదులుకొని తెల్లవారకముందే పట్టణంలో సొసైటీ సెంటర్ల వద్ద ప్రభుత్వ అనుసంధానమైన యూరియా షాపుల వద్ద రైతులు వేచి చూసిన సందర్భాలు చాలా ఉన్నాయి. గత పది పదిహేను రోజులుగా సమృద్ధిగా వర్షాలు కురవడంతో రైతన్నకు పంటకు అవసరమైన రసాయనిక ఎరువులు యూరియా కోసం అష్ట కష్టాలు తప్పడం లేదు. ఇదే విషయమై సొసైటీ వద్ద ఎదురుచూస్తున్న రైతులను ప్రశ్నించగా వ్యవసాయ శాఖ అధికారులు సొసైటీ సంబంధించిన అధికారులు రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఎప్పుడు యూరియా వస్తుందో రావట్లేదు రైతులకు తెలియపరిచే అధికారులలో సమన్వయం లోపించిందని అధికారులు రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దానికి తోడు రోజంతా మండల కేంద్రంలో ఎరువుల కోసం ఎదురుచూడాల్సి వస్తుందని కనీసం మంచినీటి భోజనం చేయకుండా ఎరువుల కోసం పంట పొలాలను వదిలి ఎదురు చూడాల్సి వస్తుందని రైతులు వారి ఆవేదనను వ్యక్తం చేశారు.

### వ్యవసాయ అధికారి పనితీరుపై అసహనం వ్యక్తం చేసిన రైతులు

దేవరకొండ మండల కేంద్రంలో స్థానిక సొసైటీ వద్ద దాదాపు 100 నుండి 150 మంది రైతులు ఎదురుచూస్తున్నప్పటికీ వారికి ఫలానా చోట యూరియా అందుబాటులో ఉందని అధికారులు తమకు తెలియపరచలేదని రైతులు మండిపడుతున్నారు. ఇదిలా ఉండగా దేవరకొండ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వా అనుబంధ సంస్థ అయిన ఎరువుల దుకాణంలో యూరియా లభిస్తుందని రైతులు తెలుసుకున్నప్పటికీని ఆ దుకాణంలో ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం 45 కేజీల యూరియా బస్తా ప్రభుత్వం కేటాయించిన ధర 266.50/–ఆ యూరియా బస్తా ఒకటికిను రైతు వద్ద దుకాణదారుడు 270/– రూపాయలు నగదుగా తీసుకున్నప్పటికీ అదే దుకాణంలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వం నియమించిన బస్తా ధర కంటే ఎక్కువగా తీసుకుంటే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాల్సిందిగా నోటీస్ బోర్డు లో పొందుపరిచినప్పటికీని ప్రత్యక్షంగా మండల వ్యవసాయ శాఖ అధికారి సమక్షంలోనే ఇదంతా జరుగుతున్న చోద్యం చూసిన అధికారి. ఇదిలా ఉండగా మండల కేంద్రంలో సాయంత్రం మరొక ప్రభుత్వ అనుబంధ యూరియా దుకాణంలో ఇలాంటి పరిస్థితి నెలకొన్ని ఉండడంతో మండల వ్యవసాయ శాఖ అధికారి తమకేమీ పట్టదు అంటూ ఉండిపోయాడు. ఇదేంటని పత్రిక మిత్రులు ప్రశ్నించగా ఈ విషయం తమకు తెలియదంటూ మాటను దాటవేస్తూ నా ఇష్టం నేను చూడలేదు ప్రభుత్వం కేటాయించిన ప్రకారమే నేను ఆన్లైన్లో రిసిప్ట్ ను కట్ చేస్తున్నానని దుకాణాదారుడు 270 రూపాయలు తీసుకుంటున్న విషయం తమకు తెలియదు అంటూ మాటను దాటవేస్తూ ప్రశ్నించిన విలేకరిపై దురుసుగా ప్రవర్తించారు. మరల ప్రశ్నించగా తమకు ఏ ఒక్క రైతు కంప్లైంట్ ఇవ్వలేదని కంప్లైంట్ ఇస్తేనే వీటిపై చర్యలు తీసుకుంటామంటూ వారు సమాధానం ఇవ్వడం గమనార్హం.

### వ్యవసాయ శాఖ అధికారి ఏడీఏ శ్రీలక్ష్మి వివరణ

ఇదే విషయమై వారి సంబంధిత ఉన్నతాధికారిని వివరణ కోరగా వ్యవసాయ శాఖ అధికారి పని ఒత్తిడి వల్ల అలా మాట్లాడి ఉండవచ్చు అని మండల కేంద్రంలో ఎక్కడ అధిక ధరలు తీసుకోవడం లేదని ఏ ఒక్క రైతు కూడా తమ దృష్టికి తీసుకు రాలేదని వారు తెలియపరిచారు. రైతు ఎవరైనా ఈ విషయమై కంప్లీట్ చేస్తే తాము ప్రభుత్వపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు.

# ఓయూలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



సికింద్రాబాద్, వార్త మిర్రర్ అక్టోబర్ 1.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అటెన్షన్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని తెలంగాణ స్టూడెంట్స్ యూనియన్ (టీఎస్యూ) రాష్ట్ర అధ్యక్షుడు నల్గొండ అంజి మండిపడ్డారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడం చేతకాక ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. కాళేశ్వరంపై సీబీఐ విచారణ కోరుతున్నట్లు అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి దిష్టిబొమ్మను ఉస్మానియా యూనివర్సిటీ లా కళాశాల ఎదుట టీఎస్ఈయూ ఆధ్వర్యంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న విద్యార్థి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా నల్గొండ అంజి మాట్లాడుతూ రైతులకు కనీసం యూరియా అందించలేని దారుణమైన స్థితిలో ప్రభుత్వం ఉందని అన్నారు. ఎరువుల దుకాణాల ముందు రైతులు పడిగాపులు పడాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎటూతోచని స్థితిలో రైతులు వ్యవసాయం వదిలి రోడ్డెక్కుతున్నారని వాపోయారు.విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను గద్దెనెక్కిన తరువాత పూర్తిగా మరిచిపోయారని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఏమైందని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్ ప్రకటనకే పరిమితమైందని ఎద్దేవా చేశారు. వీటన్నింటి నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు కుటిల యత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని హితవు పలికారు. లేనిపక్షంలో రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు.

# కార్యకలాపాల నిర్వహణలో భద్రతపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ సమీక్ష



సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 1... దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ రైలు కార్యకలాపాల నిర్వహణలో భద్రత కోసం తీసుకోవలసిన చర్యలపై సమగ్ర సమీక్షా సమావేశాన్ని సోమవారం సికింద్రాబాద్ లోని రైల్ నిలయంలో నిర్వహించారు. ఈ సమీక్షాసమావేశంలో అదనపు జనరల్ మేనేజర్ సత్య ప్రకాష్, వివిధ శాఖలకు చెందిన ప్రధానాధిపతులతోపాటు మొత్తం 6 డివిజన్లు అనగా సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు మరియు, నాందేడ్ డివిజనల్ రైల్వేమేనేజర్లు (డి.ఆర్.ఏంలు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. జనరల్ మేనేజర్ జోన్ లోని సున్నితమైన ప్రదేశాలలో భద్రతా చర్యలపై వ్యూహాత్మక ప్రాధాన్యతనిచ్చారు, వాటిలో..... రైలు షంటింగ్ చేసేటప్పుడు మరియు పట్టాలు తప్పకుండా భద్రతకు సంబందించిన నివారణ మార్గదర్శకాలు

వంతెనలు మరియు సొరంగాల నిర్మాణ సమగ్రత, సిగ్నల్ దృశ్యమానత మరియు అలారం వ్యవస్థలు, ట్రాక్ బ్లాంకెటింగ్ మరియు బ్యాలస్టింగ్, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనడానికి అన్ని భద్రతకు అవసరమైన పరికరాల సంసిద్ధత వరదలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్న రోడ్ అండర్ బ్రిడ్జిలు (ఆర్యుబి లు) పై ప్రత్యేక శ్రద్ధ సారించబడింది ,భద్రతా చర్యలను బలోపేతం చేయడానికి, సిగ్నలింగ్ వ్యవస్థలను అభివృద్ధి చేయడానికి మరియు బలమైన హెచ్చరిక విధానాలను నిర్ధారించడానికి ఆదేశాలు ఇవ్వబడ్డాయి. జనరల్ మేనేజర్ భద్రతా ప్రమాణాలను పెంచడానికి, కీలకమైన ప్రదేశాలలో 24 గంటల పర్యవేక్షణ మరియు తరచుగా తనిఖీలు నిర్వహించాలని, సున్నితమైన ప్రదేశాలలో మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేయాలని, ఖచ్చితమైన మరియు తాజా కార్యాచరణ ప్రణాళికాలను నిర్వహించాలని, భద్రతకు సంబంధించిన అన్ని కార్యకలాపాల కోసం రైల్వే బోర్డు మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని, భద్రతా కేటగిరీ సిబ్బందికి సమూహ సమావేశాలు మరియు వ్యక్తిగత కౌన్సెలింగ్‌తో సహా సిబ్బంది సెన్సిటైజేషన్ కార్యక్రమాలను అమలు చేయాలని ఆదేశించారు. జనరల్ మేనేజర్ సూపర్‌వైజర్లు క్షేత్ర స్థాయి కార్యకలాపాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఏదైనా సమస్యను తక్షణమే పరిష్కరించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని పేర్కొన్నారు. ఏదైనా భద్రతా కార్యకలాపాలు చేపట్టడంలో రైల్వే బోర్డు మార్గదర్శకాలను పాటించాలని కూడా ఆయన అధికారులకు సూచించారు. భద్రతా విభాగ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం, వారికి అవగాహన కల్పించడం కోసం గ్రూప్ సమావేశాలు వ్యక్తిగత కౌన్సెలింగ్ సెషన్‌ల ద్వారా సూచనలతో ఆయన సమావేశాన్ని ముగించారు.



## సీఐ మక్బుల్ జానీని సత్కరించిన చింతలపాటి శ్రీనివాస్



**హైదరాబాద్, వార్త మిర్రర్ : నాగోల్ లో వినాయక మండపాన్ని సందర్శించిన సీఐ మక్బూల్ జానీ ని ఘనంగా సత్కరించిన సామాజిక కార్యకర్త చింతలపాటి శ్రీనివాస్. నాగోల్ సాయి నగర్ లో ఏర్పాటుచేసిన గణేష్ మండపాలు సీఐతో పాటు ఎస్ఐలు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.**




## ఓయూలో హ్యూమన్ క్యాపిటల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో క్యాంపస్ నియామకపు డ్రైవ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 1... ఉస్మానియా విశ్వవిద్యాలయం, హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో, అరాజెన్ లైఫ్ సైన్సెస్ సంస్థ ఎంఎస్సీ (ఆర్గానిక్ కెమిస్ట్రీ) విద్యార్థుల కోసం క్యాంపస్ నియామక డ్రైవ్‌ను సోమవారం సిఎఫ్ఆర్డీ భవనం, ఇ–క్లాస్‌రూమ్, ఓయూ క్యాంపస్ లో నిర్వహించింది. ఈ నియామక డ్రైవ్‌ను ప్రొఫెసర్ జి. విజయ చరణ్, డైరెక్టర్, హెచ్ సి డి సి ఓయూ మరియు సంస్థ సీనియర్ హెచ్‌ఆర్ అధికారులు ప్రారంభించారు.ప్రొఫెసర్ విజయ చరణ్ సంస్థ ప్రతినిధులు మరియు విద్యార్థులను ఆత్మీయంగా ఆహ్వానించారు. నియామక డ్రైవ్‌లో విద్యార్థులు చూపించిన ఆసక్తి, కృషి మరియు చురుకైన పాల్గొనుటకు ప్రశంసలు తెలిపారు. అభ్యర్థులు ఎంపిక ప్రక్రియలో విజయాన్ని సాధించి, విజయవంతమైన వృత్తి మార్గాన్ని ఏర్పరచుకోవాలని సూచించారు. 100 మందికి పైగా విద్యార్థులు ఈ డ్రైవ్‌లో పాల్గొన్నారు. డాక్టర్ యు. సూర్యవల్లి, కోఆర్డినేటర్, హెచ్సిడిసి ఈ అవకాశాన్ని విద్యార్థులకు అందించినందుకు అరాజెన్ లైఫ్ సైన్సెస్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. నియామక ప్రక్రియలో ప్రి–ప్లేస్‌మెంట్ టాక్, రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్ మరియు వ్యక్తిగత ఇంటర్వ్యూలు జరిగాయి. నియామక ఫలితాలను త్వరలో ప్రకటించనున్నారు.



## సంస్థాన్‌లో కుమ్మరివీధిలో ఘనంగా గణపతి పూజ

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 01 ( వార్త మిర్రర్) : నారాయణపురం మండల కేంద్రంలోని కుమ్మరి వీధి లో గణపతి పూజ ఘనంగా నిర్వహించడం జరిగింది భక్తులు భారీ ఎత్తున పాల్గొన్నారు అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించిన భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్న చిలువేరు లింగయ్య అంజమ్మ చిలువేరు జంగయ్య, పద్మ,చిలువేరు సతీష్ కుమార్ పావని, చిలువేరు నరసింహ, అనిత, చిలువేరు గాలయ్య సాలమ్మ, చిలువేరు గాలయ్య రాములమ్మ, చిలివేరు మల్లేష్ మాధవి, పాలకూర్ల శ్రీరాములు మానస, అంజలి, శివమణి, మని చరణ్, ఆదర్శ్, యశ్వంత్, అక్షర తదితరులు పాల్గొన్నారు



## సిపిఎస్ కు వ్యతిరేకంగా మహా ధర్నాకు నల్ల షర్టులతో వెళ్లిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు

మిర్యాలగూడ నవభూమి, సెప్టెంబర్ 1:– కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సిపిఎస్) వ్యతిరేకిస్తూ సోమవారం హైదరాబాద్ ఇందిర పార్కు ధర్నా చౌక్ వద్ద చేపట్టిన మహా ధర్నాకు మిర్యాలగూడ పట్టణ పరిసర మండలాల నుంచి భారీగా ఉద్యోగులు ఉపాధ్యాయులు నల్ల షర్టులు ధరించి తరలి వెళ్లారు. రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ తీసుకున్న ఉద్యమంలో భాగంగా సెప్టెంబర్ 1 పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా నల్గొండ కలెక్టరేట్ ఎదుట నిరసన అనంతరం టీఎన్జీఓస్ డివిజన్ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ నిరసన ధర్నాకు ఉద్యోగులు తరలి వెళ్లారు. టీఎన్జీఓస్ అర్బన్, రూరల్ అధ్యక్షులు టి.గంగ పుత్ర సైదులు,డి నారాయణా, స్వామి, కార్యదర్శులు వి. మధుసూదనచారి, ఎండి నుస్రత్అలి, జేఏసీ వైస్ చైర్మన్ ఎండి. అజీమొద్దీన్, కోశాధికారి డి.కృష్ణనాయక్ , సహాధ్యక్షులు జానీ పాష, నాగేందర్, వెంకటేశ్వర్లు, నరసింహ, జానకమ్మ, రషీద, పిఆర్టియు త్రిపురారం మండల శాఖ ఆధ్వర్య ంలో మండల బాధ్యులు పులిపాటి సత్యనారాయణ, నరసింహ స్వామి, హాఫీజ్ రామ నర్సయ్య, విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు, పున్నయ్య, హుస్సేన్, కోటేష్, చిరంజీవి పాల్గొన్నారు



## కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నిరసన.

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్01 ( వార్త మిర్రర్): కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన, అపర భగీరథుడు కేసీఆర్ పై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా సంస్థాన్ నారాయణపురం బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నర్రి నర్సింహ్మా ఆధ్వర్యంలో నల్ల కండువాలు ధరించి మండల కేంద్రం లో నిరసన తెలిసిన బీఆర్ఎస్ శ్రేణులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికి వదిలేసి కేవలం కాళేశ్వరం కమిషన్ల పేరిట మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ఇబ్బంది పెట్టడానికి రాజకీయ కక్షతో వ్యవహరిస్తుందని. కాలేశ్వరం పై తప్పుడు ఆరోపణలతో కేసీఆర్ ని ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం అందజేసిన బిజెపి నాయకులు

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్01 ( వార్త మిర్రర్ ) నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన బిజెపి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రాసాల నరేష్ సాగర్ తండ్రి రాసాల వెంకన్న సాగర్ నిన్న మరణించారు విషయం తెలుసుకున్న 98 వ బూత్ బిజెపి శ్రేణులు నిరుపేద కుటుంబమైన రాసాల వెంకన్న సాగర్ కుటుంబానికి 10,000/- (పదివేల రూపాయలు) ఆర్థిక సాయం అందచేశారు, ఈ సందర్బంగా మాట్లాడుతూ రాసాల వెంకన్న కుటుంబానికి అన్నివిధాలా అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో రాసాల యాదయ్య, బద్దం యాదయ్య,గొల్లూరి యాదగిరి, సంగిశెట్టి లక్ష్మి నారాయణ,సికిలమెట్ల వెంకటేశం,నేర్లకంటి నాగరాజు, ఉప్కాగుల గిరి,సుర్వి శ్రీశైలం గౌడ్, గవ్వల వెంకటేష్ యాదవ్,చింతల గణేష్, బద్దం అంజి,ఆవుల రాజు, బద్దం గిరి,వీరమళ్ళ అరుణ్,గొల్లూరి వేంకటేష్, గొల్లూరి సాయి సాగర్,బద్దం ప్రసాద్,గొల్లూరి చింటూ, యశ్వంత్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్ యాదవ్



సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబరు01,( వార్త మిర్రర్ ):
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సెప్టెంబర్ 07,వ తారీకున ఉచిత మైగా వైద్య శిబిరాన్ని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సౌజన్యంతో ఎమ్మెల్యే తల్లి అయినటువంటి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుందని మునుగోడు నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బచ్చునగోని కిరణ్ కుమార్ యాదవ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన తలపెట్టిన ఉచిత మెగా వైద్య శిబిరాల వలన ఎంతోమంది పేద ప్రజలకు కంటి సమస్యలు తొలగుతున్నాయని,అవసరమైన వారికి కళ్ళ అద్దాలు,కంటి ఆపరేషన్లు చేయించి నియోజకవర్గం ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారని ఈ సందర్భంగా కిరణ్ కుమార్ యాదవ్ ఆయనకు నియోజకవర్గ ప్రజల నుండి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.




## అనాజిపురం విద్యార్థులకు స్కూల్ బస్సు నిలిపివేసిన మోంటెసరి హై స్కూల్ యాజమాన్యం

### విద్యార్థుల సౌకర్యార్థం స్కూల్ బస్ నడపాలని పాఠశాల గేటువద్ద తల్లిదండ్రుల ధర్నా

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి పట్టణంలోని ప్రైవేట్ మంటేసరి హై స్కూల్ యాజమాన్యం దౌర్జన్యంగా ఫీజులు వసూలు చేస్తూ అనాజిపురం గ్రామానికి చెందిన సామాజికంగా వెనుకబడిన మరియు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులు వద్ద అధిక ఫీజులు వసూలు చేస్తూ 25 సంవత్సరాలుగా బస్సు సౌకర్యాలను కల్పిస్తూ పాఠశాల విద్యార్థులను పెంచుకొని, నేడు అనాజిపురం విద్యార్థులను ఇతర గ్రామాల ప్రజలను అవమానపరుస్తూ స్కూల్ బస్సు లు నిలిపివేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. అనాజిపురం విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల గేటు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అనాజిపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బాత్క అశోక్ యాదవ్ మాట్లాడుతూ మాంటెసరీ హై స్కూల్ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని గ్రామాలకు స్కూల్ బస్ పంపడంలో వారికి ఇబ్బంది ఏందని ప్రశ్నించారు. అనాజిపురం గ్రామానికి ఇతర గ్రామాలకు స్కూల్ బస్సు నిలిపివేసి మా గ్రామ విద్యార్థులను అవమానపరిచారని, పాఠశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## గుండెపోటుతో మృతి చెందిన రసాల వెంకన్న కుటుంబానికి స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక చేయూత

### రాసాల వెంకన్న మృతి చెందడం బాధాకరం రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధినారాయణపురం మండల కేంద్రానికి చెందిన సగర కార్మికుడు రసాల వెంకన్న సగర గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకున్న స్ఫూర్తి ఫౌండేషన్ ఛైర్మన్ రాపర్తి సురేష్ సురేష్ గౌడ్తక్షణ సహాయం కింద 5000/- రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించాలని నారాయణపూర్ బిఆర్ఎస్ నాయకులకు తెలుపగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మృతుడు రాసాల వెంకన్న నివాసానికి వెళ్లి మృతదేహానికి పూలమాలలు వేసి ఆ కుటుంబానికి 5000/వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుల తెలంగాణ భిక్షం. రసాల వెంకటేష్ సాగర్. పాశం కృష్ణ యాదవ్. ఉప్పల శ్రీను. ఉప్పల ఆంజనేయులు. రాపర్తి కర్ణకర్ గౌడ్, బాకరం కృష్ణయ్య సాగర్, రసాల విజయ్ సాగర్. దోసర్ల శివ సాగర్, దోసార్ల రాజశేఖర్ సాగర్. డాక్టర్ సికిలమెట్ల వెంకటేష్ .గొల్లూరి శ్రీశైలం సాగర్ తదితరులు పాల్గొన్నారు

## శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్లు





శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ఆంజనేయులు కుమారుడి గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాంలో పాల్గొని అమెరిక నుండి తిరిగి వచ్చిన సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాగం నాగేందర్ యాదవ్ కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల క్షుణ్ణంగా పరిశీలిస్తూ సన్మార్గంలో నడుచుకొనుటకు మార్గ నిర్దేశం చేయాల్సినది తల్లి తండ్రి బాధ్యత అయితే, గురువులు ఉన్నతమైన విద్యా బోధన చేస్తూ రేపటి భావి భారత పౌరులనుగా తీర్చిదిద్దే విధంగా విద్యారంగంలో గాని క్రీడారంగంలో గాని అన్ని రంగాలలో గాని మార్గ నిర్దేశం చేసి ఉన్నత శిఖరాలలో నిలబెడతారని తెలిపారు. ఆంజనేయులు కుమారుడు భరత్ కుమార్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్ స్కూల్ నుండి విద్యను ప్రారంభించి విద్యా అభ్యాసన్ని ప్రారంభించి కేంద్రియ విద్యాలయంలో పదవ తరగతి పూర్తి చేసి అమెరికాలో ప్రతిష్టాత్మకమైన టెక్సాస్ టెక్ యూనివర్సిటీ నుండి గ్రాడ్యుయేషన్ పట్టా పొందడం చాలా గర్వంగా ఉందని కార్పొరేటర్ అన్నారు .

**ప్రతిష్టాత్మకం... టెక్సాస్ టెక్ యూనివర్సిటీ అమెరికా**

పుత్రోత్సవంతో ఆనందపరవశం చెందామని ఆంజనేయులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లికి చెందిన దాసరి ఆంజనేయులు పెద్ద కుమారుడు దాసరి భరత్ కుమార్ అమెరికాలోని టెక్సాస్ టెక్ యూనివర్సిటీ నుండి గ్రాడ్యుయేషన్ పట్టాను అందుకున్నారు. యూనివర్సిటీలో జరిగిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి హాజరవడం చాలా సంతోషదాయకంగా ఉందని తెలిపారు. భరత్ కుమార్ తండ్రి మాట్లాడుతూ నీ చిట్టి చేతిని పట్టుకోవడం నుండి నువ్వు డిగ్రీ పట్టుకోవడం వరకు చూశాను. ఎంతో గొప్ప ప్రయాణం అది. నువ్వు చాలా కష్టపడ్డావు. ఎంతో ఎదిగావు. మేమందరం గర్వపడేలా చేశావు అంటూ సంతోషంతో పేర్కొన్నారు. నీకు మేము అమ్మానాన్నగా అయినందున ఎంతో గర్వపడుతున్నామని భావోద్వేగంతో సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా రాష్ట్ర యువజన నాయకులు, రాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మేనేజింగ్ డైరెక్టర్ రాగం అనిరుధ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎఫ్బిఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

### మిర్యాలగూడ మున్సిపల్ లో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటు చేయాలి: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ



మిర్యాలగూడ సెప్టెంబర్ 1:- (వార్త మిర్రర్) జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని పాఠశాల విద్యార్థులకు కరపత్రాల పంపిణీ, ర్యాలీలు నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ కోరారు. సోమవారం ఆమె సంబందిత అధికారులు, ప్రత్యేక అధికారులు, ఆర్డిఓలతో టెలి కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూగ్రామీణ ప్రాంతంలో పెద్ద ఎత్తున హోర్డింగ్ లు ఏర్పాటు చేయండి. జాతీయ కుటుంబ ప్రయోజనం పథకం దరఖాస్తుల పరిశీలన వేగవంతం, పాఠశాల విద్యార్థులకు వీధి కుక్కలపై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించాలని, దీనిద్వారా వారి తల్లిదండ్రులకు సమాచారం వెళుతుందని, అలాగే విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించాలని చెప్పారు. దీంతోపాటు, గ్రామీణ ప్రాంతాలలో హోర్డింగ్ లు ఏర్పాటు చేసి ప్రజలకు వీధి కుక్కల వల్ల కలిగే నష్టాలు, వీధి కుక్కల స్టెరిలైజేషన్,వాక్సినేషన్, దత్తత తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. గతవారం దేవరకొండ డివిజన్లో వీధి కుక్కల వ్యాక్సినేషన్ ,దత్తత కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహించడం పట్ల ఆమె దేవరకొండ డివిజన్ అధికారులు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారిని అభినందించారు. ఇదేవిధంగా అన్ని మున్సిపల్ పట్టణ ప్రాంతాలలో కుక్కల వ్యాక్సినేషన్ తో పాటు, స్టెరిలైజేషన్, కుక్కలను దత్తత తీసుకునే విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఇందుకుగాను కుక్కల ప్రేమికులతో సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో ఎనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం ఏర్పాటుకు తక్షణమే అంచనాలను రూపొందించి ప్రణాళిక తయారు చేసి పంపించాలని జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్, మునిసిపల్ ప్రత్యేక అధికారి ఎం.నారాయణ్ అమిత్ ను ఆదేశించారు. పంచాయతీ శాఖ ద్వారా అన్ని గ్రామీణ ప్రాంతాలలో హోర్డింగులు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా పట్టణ ప్రాంతాల మున్సిపల్ అధికారులతో అనుసంధానం చేసుకొని కుక్కలకు వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్, దత్తతలకు చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. అన్నీ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు సైతం వారి మండలాలలో చెత్త, చెదారం, డంపింగ్ యార్డులు గుర్తించి ఎప్పటికప్పుడు వాటిని శుభ్రం చేయించాలని, అలాగే కుక్కలను గుర్తించి వాటికి వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్, దత్తతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఇటీవల జగిత్యాల జిల్లాలో మూడు సంవత్సరాల బాలుడు కుక్క కాటుకు గురై మరణించిన సంఘటన లాంటిది నల్గొండ జిల్లాలో జరగడానికి వీలులేదని, ఆ విధంగా అధికారులు అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దరఖాస్తుల పరిశీలనలో వెనుకబడిన తహసిల్దార్లు దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి ఆర్డీఓలకు పంపించాలని, నల్గొండ, చండూరు, మిర్యాలగూడ, దేవరకొండ ఆర్డీఓలు వారి వద్ద ఉన్న దరఖాస్తులన్నింటిని ఆన్లైన్ ద్వారా డిఆర్ఓ పంపించాలని చెప్పారు. సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి బి.బిక్షపతి మాట్లాడారు.

## తమ భూమిని అక్రమించిన వారిపై చర్యలు తీసుకొని తమకు రక్షణ కల్పించాలని వేడుకున్న పట్టించుకోని అధికారులు



మిర్యాలగూడ, సెప్టెంబర్ 1 :- (వార్త మిర్రర్) తమ భూమిని ఆక్రమించిన వ్యక్తులపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని, రక్షణ కల్పించాలని రెవిన్యూ, పోలీసు అధికారులను పట్టాదారులు హాజీ, మోబిన్, రహీం, జబ్బర్, సత్తార్, రఫీ, కలీం, మతిన్, మూవీస్ ముజ్జులు కోరారు. ఆదివారం స్థానిక కరీం ఫంక్షన్ హాలులో జరిగిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మా తండ్రి అబ్దుల్ మజీద్, బాబాయ్ మహ్మద్ హుస్సేన్ పేరు మీద 741 సర్వే నెంబర్లు రెడ్డి కాలనీ భాగ్యలక్ష్మి రైస్ మిల్లు వెనకాల 1978లో ఆ రెవెన్యూ రికార్డు ప్రకారం 2 ఎకరాల 13 గుంటలు ఉండగా అట్టి భూమిని మేము పాలేటి నాగభూషణ్ అమ్మ 2 ఎకరాల 19 గుంటలు మా తండ్రి మజీద్, మా బాబాయి హుస్సేన్ పేరు మీద రిజిస్ట్రేషన్ చేశారన్నారు. 1995లో ఇట్టి భూమి ప్లాట్లు చేసి అమ్మమన్నారు. కొద్ది భూమి మాత్రం రైస్ మిల్ సంబంధించిన బూడిద నీళ్లతో ఉండడం వల్ల అట్టి భూమిని మా తల్లిదండ్రులు ?? అమ్మకుండా వదిలేశరన్నారు. ఆ భూమిని కొంతమంది దళారులు సలీం కాంగ్రెస్ నాయకుడు సలీం బ్రదర్స్ రహీం వారి చుట్టాలు రిజ్వాన్ విక్రమ్ అనే వాళ్ళు ఆక్రమించి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు కోర్టులో నడుస్తున్న సంగతి తెలిసిన కూడా కాంగ్రెస్ నాయకుడు అధికార పార్టీ సలీం అతని సోదరులు చుట్టాలు 50 మంది కిరాయి గుండాలు కొంతమందిని వ్యక్తులను తీసుకొచ్చి కోట్లు కేసు నడుస్తున్నాయని చెప్పిన వినకుండా ఫినిసింగ్ వేసే ప్రయత్నం చేస్తుండగా భూమి మీద మేము అడ్డుకోగా మీ మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతాము మాకు ఎంపీ రఘువీర్ రెడ్డి గారి సపోర్ట్ ఉన్నాయని మిమ్మల్ని కేసులు పెడతామని బెదిరించగా మేము అదే రోజు మళ్ళీ స్టేషన్లో ఫిర్యాదు అయినాము అయినా కూడా అధికారులు మాకు పట్టించుకోలేదు వారు అక్రమంగా కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు మేము అడ్డుకుంటుంటే అక్రమ కేసులు పెట్టి మమ్ముల్ని ఇబ్బంది పెట్టడానికి చూస్తున్నారు



## లేడీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయకుని పూజలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : చందానగర్ లో ని హుడా కాలనీలో గత 20 సంవత్సరాలుగా వినాయక మండపం లేడీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు గణేశుడికి ప్రతి ఏటా అత్యంత వైభవంగా విశేష పూజలు చేయుచున్నారు. ఈ సంవత్సరం కూడా గణేశుడిని స్థాపించి కుంకుమార్చన మరియు ఇతర పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా పూజించి ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు స్వామివారి అందు అన్న ప్రసాదాలు నిర్వహించి దాదాపు 1000 మందికి అన్న ప్రసాదం అందించడం జరిగింది అన్నప్రసాదానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి అసోసియేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కుసుమ కుమారి, విజయ కుమారి, అలివేలు, కేరళ కుమారి సుజాత ఉమా యామిని తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామ్ హిల్స్ కాలనీలోని స్నేహ హిట్స్ అపార్ట్మెంట్లో నెలకొల్పిన గణేష్ లడ్డుని 3 లక్షల 11 వేలకు వేలం పాటలో దక్కించుకున్న ప్రవీణ్ కుమార్



ఎల్బీనగర్, 1 సెప్టెంబర్ :గణేష్ నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకొని ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో విఘ్నేశ్వరుడి పూజా కార్యక్రమంలో కన్నుల పండుగ నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద అలంకరణలు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తున్నారు. మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని శ్రీరామ హిల్స్ కాలనీ లో గల స్నేహ హైట్స్ అపార్ట్మెంట్లో నెలకొల్పిన గణనాధునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం రాత్రి నిర్వహించిన నిమజ్జనోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులు లడ్డు వేలం పాటను ఏర్పాటు చేశారు. పోటా పోటీగా జరిగిన లడ్డు వేలం పాటలో స్నేహ హైడ్స్ అపార్ట్మెంట్లో నివాసముంటున్న ఎస్. ప్రవీణ్ కుమార్ గణనాధుని లడ్డును 3.11.111 లక్షల రూపాయలకు కైవసం చేసుకుని తన భక్తిని చాటుకున్నారు. నవరాత్రులు పూజలు అందుకున్న విగ్నేశ్వరుడి లడ్డను కైవసం చేసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని ప్రవీణ్ కుమార్ వెల్లడించారు.

# సెప్టెంబర్ 9 న ఛలో హైదరాబాదు చేయూత పెన్షన్ దారులు లక్షలాది మంది తరలాలి

**ప్రభుత్వం ఇచ్చిన హామీ వెంటనే నెరవేర్చాలి.**

**రాయికల్ లో పెన్షన్ దారుల సన్నాహాక సదస్సు**

**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 1 : ప్రభుత్వంపై పెన్షన్ దారులు తాడో పేడో తెలుసుకునేందుకు సెప్టెంబర్ 9న హైదరాబాద్ లక్షల మంది తరలిరావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మాదిగల ముద్దుబిడ్డ మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో శివాజీ రెడ్డి గార్డెన్ లో జరిగిన వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా మంద కృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.... వికలాంగులకు 6000 వేలు, సమస్త చేయుత పెన్షన్ దారులకు 4000 రూపాయలు సెప్టెంబర్ 8 లోపే పెంచాలని డిమాండ్ చేశారు. సెప్టెంబరు 9న హైదరాబాద్ చేరుకొని ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డితో తాడోపేడు తెలుసుకుంటామని మహాజననేత హెచ్చరించారు. సెప్టెంబర్ 9న హైదరాబాదుకి లక్షలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీని రేవంత్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల



గంగారం, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సురుగు శ్రీనివాస్, రాయికల్ మండలం ఇంచార్జ్ నక్క సతీష్, కో ఇంచార్జి పొడేటి సునీల్, మండల అధ్యక్షుడు దొబ్బల వేణుగోపాల్, దివ్యాంగుల మండల అధ్యక్షులు సామర్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మహేష్, ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిసాన్, ఎంఆర్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, బొల్లె అనిల్, జిల్లా కార్యదర్శి సంగెపు మత్తు, మీసాల సాయిలు, బెక్కం వెంకటేష్, పాల్గొన్నారు.

# టీఎల్ఎం మేళలతో విద్యార్థులు ఎంతో నైపుణ్యం సాధిస్తారు

**::: కల్వకుర్తి సీనియర్ జడ్జి శ్రీదేవి**

కల్వకుర్తి సెప్టెంబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:-ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించడానికి టిఎల్ఎం మేళాలు ఎంతగానో దోహదపడతాయని కల్వకుర్తి సీనియర్ జడ్జి శ్రీదేవి అన్నారు. కల్వకుర్తి జెడ్.పి హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన టిఎల్ఎం మేళకు కల్వకుర్తి సీనియర్ జడ్జి శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో మేదోసంపతి, మనోవికాసం పెంపొందించడం ఈ మేళాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో మనో కంఠస్థం కోసం వారికి సులువుగా అర్థమయ్యే విధంగా ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు బొమ్మలు స్వయంగా వేసి విద్యార్థులకు నేర్పించడం అభినందనీయమన్నారు. ఈ నైపుణ్యం ప్రైవేటు పాఠశాలలో ఎక్కడ కనిపించదని సీనియర్ జడ్జి శ్రీదేవి అన్నారు. ఈ పరంపర నిరంతరం కొనసాగిస్తూ విద్యార్థులను దేశ అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఆమె ఆకాంక్షించారు. పలు రంగాలలో ప్రథమ, ద్వితీయ బహుమతులు సాధించిన పాఠశాల ఉపాధ్యాయులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం బెక్కర ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మ్యాథమెటిక్స్ రంగంలో ప్రథమ బహుమతినీ, మ్యాథమెటిక్స్ రంగంలో ద్వితీయ బహుమతిని ఊరుకొండ పేట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు సీనియర్ సివిల్ జడ్జి శ్రీదేవి పాఠశాల




ఉపాధ్యాయులకు ఈ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శంకర్ నాయక్ ,సీఐ నాగార్జున,ఎస్సై మాధవరెడ్డి ,కల్వకుర్తి, ఊరుకొండ మండలాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

# జిల్లా ముదిరాజ్ మహాసభకు అధ్యక్షులుగా కుంభం చందు ముదిరాజ్

కల్వకుర్తి సెప్టెంబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:- తెలంగాణ ముదిరాజ్ మహాసభకు నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడిగా చందు ముదిరాజ్ ను నియమించిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ,నాగర్ కర్నూల్ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు నూకం వెంకటేష్ ముదిరాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్ద విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ నిజాయితీ కష్టపడేతత్వం ఉన్న వ్యక్తి చందు ముదిరాజ్ ని జిల్లా అధ్యక్షుడిగా నియమించడం సంతోషంగా ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన యువత అధ్యక్షుడిగా నియమితులైన చందు ముదిరాజ్ మాట్లాడుతూ, ఆర్థికంగా, రాజకీయంగా వెనకబడిన నా ముదిరాజ్ జాతిని, యువతని చైతన్యపరిచేందుకు శాయశక్తుల ప్రయత్నిస్తానని, ముదిరాజ్ కుల బంధువుల సమస్యలపై పోరాడుతానని, కష్టాల్లో నా జాతి వెంట ఆసరాగా నిలబడతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రకాష్ ముదిరాజ్,ఫిషరీస్ నాగర్ కర్నూల్ జిల్లా డైరెక్టర్ గొడుగు భాను చందర్ ముదిరాజ్,శేఖర్ ముదిరాజ్, నాగర్ కర్నూల్ జిల్లా ముదిరాజ్ మహాసభ కార్యదర్శి పుట్ట వెంకటయ్య ముదిరాజ్, ఎఫ్ సి ఎస్ యంగంపలి అధ్యక్షులు రామస్వామి ముదిరాజ్, ఎఫ్ సి ఎస్ జిల్లెల అధ్యక్షులు జంగయ్య ముదిరాజ్, ఎఫ్ సి ఎస్ మార్జాల అధ్యక్షులు శ్రీకాంత్ ముదిరాజ్.పరమేష్ ముదిరాజ్, చంద్ర శేఖర్ ముదిరాజ్, సాయి ముదిరాజ్, శివ



ముదిరాజ్,మణి ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్, శివ సాయి ముదిరాజ్, వినయ్ తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## బలరాంనగర్ కాలనీ సమస్యలు పరిష్కరించండి

**మున్సిపల్ కమిషనర్, ఏఈ కి వినతిపత్రం అందజేసిన కాలనీ వాసులు**

కల్వకుర్తి సెప్టెంబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మున్సిపాలిటీ లోని బలరాం నగర్ సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ రోడ్డు లో నెలకొనీ ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాలనీ వాసులు సోమవారం మున్సిపల్ కమిషనర్,ఏఈ లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వసూలు మాట్లాడుతూ ఏండ్లు గడుస్తున్న అభివృద్ధికి నోచుకోలేక పోయాయన్నారు. కాలనీకి కుర్మిద్దా గ్రామం వెళ్లే దారి కూడ ఉండటం ద్వారా అధికారుల సమన్వయ లోపంతో పట్టించుకోలేక ఏండ్లు గడుస్తున్నాయన్నారు. కిలోమీటర్ మేర గుంతల రోడ్డులో అవస్థల ప్రయాణం ఆయాసంగా మారిందన్నారు. ఈ రోడ్డు 8 గ్రామాలను కలుపుతుందన్నారు. వర్షం పడితే ఈ రోడ్డు, కాలనీలు చిత్తడిగా మారి భారి గుంతలు ఏర్పడ్డాయన్నారు. తాత్కాలిక మరమ్మాతులైన చేపట్టాలని మున్సిపల్ అధికారులకు విన్నపించుకున్నారు. మౌలిక వసతుల్లో అనునిత్యం సమస్యలతో సతమవుతున్నమన్నారు. నెలలు, ఏండ్లు గడుస్తున్నాయే తప్ప సమస్య మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందనీ, ఈ కాలనీలో దాదాపు 40 ఇండ్లు ఉంటాయన్నారు. కాలనీలలో పురపాలక శాఖ కు సంభందించినటువంటి పరిశుభ్రత కార్యక్రమాలు కూడ జరగటం లేదన్నారు. ఈ చిత్తడి, మురుగు, మురికి నీటిపై దోమలు వేగంగా వృద్ధి చెందుతుండటంతోఅపరిశుభ్రతకు



గురై పెద్దలు, చిన్నారులు రోగాల భారిన పడుతూ ఆసుపత్రుల చుట్టు ప్రదక్షిణాలు చేస్తున్నామన్నారు. సిసీ రోడ్లు, మురుగు కాల్వల వ్యవస్థ, తాగునీటీ సరఫరా, పారిశుధ్య నిర్వహణ లేక అవస్థల పాలవుతున్నమన్నారు. చిన్నారులు, పెద్దలు పాటశాలలకు, కల్వకుర్తి టౌన్ లోకి వెళ్ళాలంటే ఈ గుంతల రోడ్డులో అవస్థలు పడుతున్నామన్నారు. ఈ గుంతల ప్రయాణంలో తరచూ వాహనాలపై నుంచి కింద పడ్డ సందర్భాలు అనేకమని అన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కాలనీల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొన్నారు.



## ప్రతి పాఠశాల తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు పొంది ఉండి, విద్యార్థులు యుడైస్ ప్లస్ లో పేరు నమోదు అయ్యుండాలి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 1:- (వార్త మిర్రర్) ప్రతి విద్యార్థి యుడైస్ ప్లేస్ లో నమోదు చేసుకోవాలని మిర్యాలగూడ మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్ కోరారు. సోమవారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు మండల వనరుల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వివరాలు యుడైస్ ప్లేస్ లో నమోదు చేయగలరని, ఏడు సంవత్సరాల విద్యార్థులకు ఆధార్ అప్డేషన్ పాఠశాలకు వచ్చి ఉచితంగా చేయించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి ఎపీపీఎఆర్ ఐడి జనరేట్ చేయ వలనని, ప్రతి పాఠశాల తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు పొంది ఉండాలన్నారు. పాఠశాల గుర్తింపు ఏ పేరుతో ఉన్నదో అదేవిధంగా పాఠశాలల బోర్డులు ఉండాలన్నారు. మూసివేసిన పాఠశాలలు రికార్డులు ఎంఆర్సి కేంద్రానికి అప్పగించవలెను లేనిచో క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. అడ్మిషన్ రిజిస్టర్లను అప్డేట్ చేసుకోగలరని ఎలాంటి ఆధారాలు లేకుండా పుట్టిన తేదీ మార్చకూడదని సమావేశంలో సూచనలు చేశారు. సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.



## గణనాధునికికి ప్రత్యేక పూజలు ఘనంగా అన్నదాన కార్యక్రమం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 01 : ప్రతి పనిలో విఘ్నాలను తొలగించి.. విజయం సిద్ధించేలా ఆశీర్వదించే స్వామి విఘ్నేశ్వర స్వామి అని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్ తెలిపారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులో, శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయులు ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్- వాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏసిపి మధుసూదన్ రెడ్డి, సిఐ మన్మధకుమార్, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద గళ్ళ సతీష్ గౌడ్, మాజీ గ్రంధాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బడుగు మాణిక్యం, బిఆర్ఎస్ యువజన నాయకులు తోర్పునూరి నరసింహ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు తొర్పునూరి రవి గౌడ్, ది ప్రెస్ క్లబ్ చౌటుప్పల్ అధ్యక్షులు దోనూరి రామ్ రెడ్డి తో కలిసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పాత్రికేయులు, పుర ప్రజలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# వినాయక చవితి ఉత్సవాలు యువతలో ఉత్సాహాన్ని నింపుతాయి

**టి ఎస్ సి వి రాష్ట్ర అధ్యక్షుడు హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి**

సంస్థాన్ నారాయణపూర్ సెప్టెంబర్ 01( వార్త మిర్రర్) : మునుగోడు నియోజకవర్గంలోని మల్లారెడ్డి గూడ గ్రామంలో యంగ్ స్టార్ యూత్ సభ్యులు,కింగ్ స్టార్ యూత్ సభ్యులు గ్రామ పెద్దలు చిన్నపిల్లలు నెలకొల్పిన వినాయకుల మండపాలను సందర్శించి పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ మాట్లాడుతూ యువతలో చైతన్యాన్ని నింపడానికి నూతన ఉత్తేజాన్ని కలిగించి స్నేహ భావాలను మానవ సంబంధాలను పెంపొందించడంలో వినాయక చవితులు దోహదపడతాయి అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు కొల్ల మహేష్ ఈసం రామకృష్ణ అనిమల్ల శ్రీరామ్ మండల అధ్యక్షుడు పల్లె వెంకట్ రెడ్డి యంగ్ స్టార్ యూత్ నాయకులు నవీన్ కింగ్ స్టార్ యూత్ సభ్యులు తోటకూరి వెంకటేష్, పవన్, తరుణ్, ఆంజనేయ గుడి వినాయక ఆర్గనైజర్ కొండూరు శ్రీనివాస్ మరియు అనేకమంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## మిర్యాలగూడలో భగ్గుమన్న బి ఆర్ ఎస్ శ్రేణులు

మిర్యాలగూడ సెప్టెంబర్ 1:-( వార్త మిర్రర్) కాళేశ్వరంపై వేసిన కమీషన్ రిపోర్టు మీద అసెంబ్లీ లో జరిగిన చర్చలో ప్రతిపక్షాల గొంతునొక్కి కెటీఆర్, హరీష్ రావులను మాట్లాడనివ్వకపోవటంపై అదేవిధముగా తెలంగాణ రాష్ట్రం సాధించిన కెసిఆర్ పై లేనిపోని అభాండం మోపి కాళేశ్వరంపై జరుగుతున్న కేసును సిబిఐ కు అప్పజేప్పడంపై తీవ్రంగా ఖండించిన మిర్యాలగూడ బిఆర్ఎస్ శ్రేణులుమిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నిరసనకు పార్టీ అధిష్టానం పిలుపు, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావు సూచన మేరకుమాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసనకు పార్టీ శ్రేణులు పాల్గొని రేవంత్ రెడ్డి డౌన్ డౌన్, కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు మార్మోగాయి. అనంతరం తిప్పన విజయసింహారెడ్డి మాట్లాడుతూ 6 దశాబ్దాల కలను సాకారం చేసిన మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, అవతరణ అనంతరం 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉండి , తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ పై అక్కసు వెళ్లగక్కుతూ ఇచ్చిన గ్యారెంటిలను అమలు చేయకుండా కాలం వెల్లడిస్తూ కాళేశ్వరం మీద లేని పోనీ పనికిమాలిన మాటలు ఆరోపణలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస్రెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, అన్నబీమోజు నాగార్జునచారి, ఎండి.మోహసిన్అలీ, ఎండి.యూసుఫ్, హాతిరాంనాయక్, కుందూరు వీరకోటిరెడ్డి, ధనావత్ బాలాజీ నాయక్, ఎండి.షోయబ్, పద్మశెట్టి కోటేశ్వరరావు, ధీరావత్ రవినాయక్, కుర్ర శ్రీను నాయక్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎం పిటీసిలు, వార్డు ఇంచార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## వనస్థలిపురం డివిజన్ బిజెపి పూర్తిస్థాయి నూతన కమిటీ ప్రకటించిన డివిజన్ బిజెపి అధ్యక్షులు కాటం క్రాంతి గౌడ్

ఎల్బీనగర్,1 సెప్టెంబర్ : వనస్థలిపురం డివిజన్ బిజెపి పూర్తిస్థాయి కమిటీని డివిజన్ బిజెపి అధ్యక్షులు కాటం క్రాంతి గౌడ్ ప్రకటించారు. డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులుగా గంగాపురం రామాంజనేయులు గౌడ్, దాసోజు దయాకర్ ఆచారి, బొడ్డుపల్లి వెంకటేష్ కుర్మా, కొత్త అభినందన్ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా ఆది నరసింహారావు, అరుణ్ కుమార్ జోగి, చీలా రోజా గుప్తా, కార్యదర్శులుగా పోరెడ్డి రాంరెడ్డి, బంటు అశోక్, గోపి నాయక్, పురం రక్షిత రెడ్డి, కోశాధికారిగా అశోక్ వంగమూడి, ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా కుంచా అనిల్ కుమార్ గౌడ్, యువ మోర్చా అధ్యక్షులుగా నీల హరిచరణ్ గౌడ్ లను ఎంపిక చేసినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసే విధంగా ప్రతి ఒక్కరు పని చేయాలని క్రాంతి గౌడ్ సూచించారు.



## మోడల్ స్కూల్ల ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఆరు నెలలుగా అందని తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదురుకుంటున్న సిబ్బంది

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 1: రాష్ట్రంలోని 194 మోడల్ స్కూల్లలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బంది ు కంప్యూటర్ ఆపరేటర్లు, ఫిజికల్ డైరెక్టర్లు (పీడీ లు), అటెండర్లు, వాచ్మెన్లకు గత ఆరు నెలలుగా జీతాలు రావడం లేదు. దీనివల్ల వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పనికి తగిన సమాన వేతనం కూడా ఇవ్వకుండా, ప్రస్తుతం శ్రమదోపిడీకి లోనవుతున్నారు. ఇప్పటికే చిన్న జీతాలతో కుటుంబ పోషణ సాగిస్తున్న ఈ సిబ్బంది, జీతాలు కూడా ఆరు నెలలుగా రాకపోవడంతో తీవ్ర సంక్షోభంలోకి వెళ్లారు. కొన్ని కుటుంబాలు బతుకుదెరువు కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితికి కూడా దారి తీసింది. ప్రస్తుతం స్కూలుకు రాక ట్రాన్స్పోర్ట్ ఖర్చులు కూడా భరించలేని స్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో, సెప్టెంబర్ 1 నుండి జీతాలు అందేవరకు స్కూల్కు హాజరు కాకుండా నిరసన వ్యక్తం చేయాలని వారు నిర్ణయించారు. ఈ నిర్ణయం మోడల్ స్కూల్ల నిర్వహణపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఎందుకంటే ప్రతీ మోడల్ స్కూల్లో సగటున 700 మంది విద్యార్థులు ఉన్నారు. కానీ వారి నిర్వహణకు కేవలం ఒక్క పీడీ, ఒక్క కంప్యూటర్ ఆపరేటర్, ఒక్క అటెండర్, ఒక్క వాచ్మెన్ మాత్రమే ఉన్నారు. వీరి లేకుండా స్కూల్ నిత్య చర్యలు సక్రమంగా కొనసాగడం కష్టంగా మారుతుంది. ఈ సమస్యను గమనించిన తల్లిదండ్రులు కూడా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. మోడల్ స్కూల్లలో విద్యార్థుల భవిష్యత్ను దృష్టిలో ఉంచుకుని, ఈ ఔట్సోర్సింగ్ సిబ్బందికి తక్షణంగా జీతాలు విడుదల చేయాలని కోరుతున్నారు.

# ఆరోపణల నుంచి కేసీఆర్ కడిగిన ముత్యంలా బయటకు వస్తారు

**ప్రజలంతా కేసీఆర్ ను కోరుకుంటున్నారు .. కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు**

**అసెంబ్లీలో మంత్రుల దాడిని హరీష్ రావు అభిమన్యుని వలే ఎదుర్కొన్నాడు**

**చౌటుప్పల్ లో బీఆర్ఎస్ నిరసన ర్యాలీ.. మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 01 : బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను బధనాం చేయడం కోసం కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్, గోష్ కమిటీ విచారణ రిపోర్టు పేరుతో అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం రాద్ధాంతం చేయడం, కేసును సిబిఐ కి అప్పగించడాన్ని నిరసిస్తూ సోమవారం చౌటుప్పల్ పట్టణంలోని జాతీయ రహదారిపై బిఆర్ఎస్ శ్రేణులు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ నిరసన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్ స్టేషన్ కు ఎదురుగా జాతీయ రహదారిపై బైఠాయించారు. జాతీయ రహదారిపై బీఆర్ఎస్ శ్రేణులు బైఠాయించడంతో ట్రాఫిక్ కు కొంత అంతరాయం ఏర్పడింది. దీంతో చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడకు చేరుకొని బైటాయించిన బీఆర్ఎస్ శ్రేణులను బలవంతంగా తొలగించి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీలో మంత్రుల దాడిని మాజీ మంత్రి హరీష్ రావు అభిమాన్యుని వలె ఎదుర్కొన్నాడన్నారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా కెసిఆర్ ను గాని బీఆర్ఎస్ ను గాని ఏమీ చేయలేరన్నారు. బిఆర్ఎస్ ఏ కార్యక్రమం తలపెట్టిన కాంగ్రెస్ అడ్డుకోవాలని చూస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను గాలికొదిలేసి, కేవలం కాళేశ్వరం కమీషన్ల పేరిట కేసీఆర్ ను ఇబ్బంది పెట్టడానికి రాజకీయ కక్షతో వ్యవహరిస్తున్నారన్నారు. అసెంబ్లీలో కాళేశ్వరం కమిషన్ పీసీ ఘోష్ కమీషన్ ఇచ్చిన 600 పేజీల నివేదికను కేవలం 60 పేజీలుగా మార్చి, కేసీఆర్ పై తప్పుడు ఆరోపణలు మోపడం పై తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం మానేసి, కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం రాజకీయ ప్రతీకారానికి పరిమితమైపోయిందన్నారు. రైతులు ఎరువుల కోసం, యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నారు, గోదావరి జలాలను రైతులకు అందిస్తామని ఒకపక్క చెప్తూనే మరో ప్రక్క కాళేశ్వరం మూడు పిల్లర్లు కృంగినంత మాత్రాన రిపేరు చేయించకుండా పూర్తిగా కాళేశ్వరం ప్రాజెక్టునే పనికిరాదని చెప్తున్నారని, ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా మరోసారి ప్రజలను మభ్య పెట్టడం కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు విషయాన్ని ముందుకు తీసుకు వచ్చిందని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. రైతులకు అందిస్తామని మరోపక్క కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం తప్పుడు ఆరోపణలతో కేసీఆర్ ను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుందని, పీసీ ఘోష్ నివేదికను తారుమారు చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ నిజాన్ని దాచిపెట్టాలని చూస్తోందన్నారు. తెలంగాణ ప్రజలతో కలిసి ఈ అన్యాయానికి వ్యతిరేకంగా చేపట్టిన మా పోరాటం మరింత ఉధృతం చేస్తామని ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ విజయడంకా మోగిస్తుందని, కాంగ్రెస్ కు పరాభవం తప్పదని కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాలలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, యువజన విభాగం అధ్యక్షుడు తొర్పునూరి నరసింహ గౌడ్, నాయకులు బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, చౌట వేణుగోపాల్, కొత్త పర్వతాలు యాదవ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, ఊడుగు మల్లేశం, కర్నాటి వెంకటేశం, సుర్వి యాదయ్య గౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి, ఆల్మాస్పేట కిష్టయ్య, ఆందోజు శంకరాచారి, సుర్కంటి శంకర్ రెడ్డి, నల్పరాజు రమేష్, కొయ్యడ శేఖర్, ఆరుట్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చెయ్యండి: ఎస్ఎఫ్ఐ

దేవరకొండ సెప్టెంబర్ 01 వార్త మిర్రర్ : భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఇంటర్మీడియట్ విద్యను అభ్యసిస్తున్న ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీ విద్యార్థుల పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ 8,150 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని, స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ సరైన సమయానికి రాక విద్యార్థులు పై చదువులు చదవలేక మధ్యలోనే విద్యను ఆపేయాల్సిన పరిస్థితి నెలకొందని,పై చదువులకు వెళ్లే విద్యార్థులకు ప్రైవేటు కళాశాలల నుండి స్టడీ, కండక్టు,టిసిలు మెమోలు, ఇవ్వకుండా యజమాన్యం తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నాయని అన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న సంక్షేమ హాస్టల్ల పరిస్థితి సొంత భవనాలు లేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొందిఅని, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు ప్రతినెలా తప్పనిసరిగా మెస్ కాస్మోటిక్ చార్జీలు,ఇవ్వాలని అన్నారు.వెంటనే రాష్ట్ర ప్రభుత్వం విద్య పట్ల సమీక్ష నిర్వహించి.విద్యారంగానికి మంత్రిని కేటాయించాలని అన్నారు.అదేవిధంగా నూతన విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ




కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు నక్క గణేష్,రామావత్ రాజేష్, రోహిత్,అఖిల్, రామలింగం,అనిల్,శివరాం,పి.మునేష్,ప్రశాంత్, శివ,తిరుమలేష్, మహేందర్, చరణ్ తదితరులు పాల్గొన్నారు

# బిజెపి కార్యాలయ ముట్టడికి నేపథ్యంలో ముందుస్తు అరెస్టులు చేపట్టిన ఓయూ పోలీసులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 1.... బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్, ఇతర విద్యార్థి సంఘాలు కేంద్ర ప్రభుత్వాలకు బీసీలపై ఎటువంటి చిత్తశుద్ధి లేదని బీసీ ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఓయులో మాట్లాడుతూ అసెంబ్లీలో బీసీ బిల్లు,ఆమోదం తెలిపి రాష్ట్ర పతి కి పంపడం జరిగిందని కేంద్ర ప్రభుత్వుపై ఒత్తిడి తేవడంలో రాష్ట్ర తెలంగాణ బీజేపీ ఎంపిలు విఫలం అయ్యారని ఆయన ఆరోపించారు. రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పిస్తూ 9వ షెడ్యూల్లో చేర్చకుండా బీసీలకు బిజెపి ద్రోహం చేస్తుందన్నారు. కేంద్రం ప్రభుత్వం తమిళనాడు తరహా రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని కోరారు.50 శాతం రిజర్వేషన్ల సీలింగ్ను ఎత్తివెయ్యడమే శాశ్వత పరిష్కారం అని పేర్కొన్నారు.2019 లో ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ లను కేంద్రం ప్రభుత్వం అమలు చేసిన విధానమే తెలంగాణ రాష్ట్ర బీసీ 42 శాతం బిల్లు ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేంద్రం ప్రభుత్వం బీసీ బిల్లును అమలు చేయకుంటే తెలంగాణ బీజేపీ ఎంపీ లు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బీజేపీ ఎంపీ లు బీసీ బిల్లును కేంద్రం అమలు చేయడంలో ఒత్తిడి తేవడంలో విఫలం అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు బి సి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కొమ్మనబోయిన సైదులు (టి ఎస్ పి) తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు. ఈ కార్యక్రమంలో బారి అశోక్ కుమార్, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర




అధ్యక్షులు వీరబోయిన లింగయ్య, టి ఎస్ ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ భూషణ్, వి జె ఎస్ విద్యార్థి సంఘం ఓయూ ప్రెసిడెంట్ కడారి రమేష్ యాదవ్, తెలంగాణ ముదిరాజ్ విద్యార్థి సంఘం నాయకులు కోల శేఖర్,బీసీ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఓయూ నాయకులు శ్రీధర్,వెంపడి అభిలాష్, శంకర్,గౌడ విద్యార్థి సంఘము అధ్యక్షులు వీరేష్ పాల్గొన్నారు.

# శ్రీ సిద్ధి వినాయక గణపతి శోభాయాత్రలో పాల్గొన్న సామాజికత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం అనంతరం గ్రామంలో శ్రీ సిద్ధి వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి నిమర్జనం కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ గణపతి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ సిద్ధి వినాయక అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన గణపతి శోభయాత్ర సాంప్రదాయబద్ధంగా వైభవంగా నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం గణపతిని అలంకరించిన వాహనంలో వాడవాడలా తిరుగుతూ బ్యాండ్ భాజా మేళాలతో యువకుల ఆటపాటలతో గణపతి భజనలతో గంగమ్మ ఒడిలోకి తీసుకెళ్లారు గణపతి నీ ఈ కార్యక్రమంలో అనంతరం గ్రామ ప్రజలు శ్రీ సిద్ధి వినాయక అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## లాలాపేట్ ఇందిరానగర్ బీ కాలనీలో ఘనంగా గణేష్ ఉత్సవాలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 1... లాలాపేట్ ఇందిరానగర్ బి కాలనీలో ని వానరసేన ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడు నిత్య పూజలు అందుకుంటున్నాడు. అందులో భాగంగా స్థానికులు గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వహకులు రేవంత్, యోగేష్,వేద కుమార్,హర్షిత్, హృతిక్,త్రిలోక్,ఆపిల్,హేమంత్,సంకల్ప్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



# గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన యేలిమేటి అమరేంద్రరెడ్డి

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... సెప్టెంబర్.. 01 :మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో కుర్మ సంఘం సహా వివిధ సంఘాల ఆధ్వర్యంలో గణేష్ మండపాలలో వెలసిన గణనాథులకు కాంటెస్టెడ్ ఎం ఎల్ ఎ టీపీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేంద్ర రెడ్డి, ముఖ్యఅతిథిగా పాల్గొని వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్న కార్యక్రమం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో వంగటి మధు, ఏ. శ్రీనివాస్, రాజేష్ ఠాకూర్ కుర్మ సంఘం: తరపున ఎక్క వెంకటేష్, ఎక్క సత్యనారాయణ, ఎక్క మల్లేశ్, కుంద కొమరయ్యలు , హనుమాన్ యువత సంఘం తరపున అఖిల్, చింటూ, భాను, క్రాంతి, చిన్నూ, మనీష్ శివ గణేశ యువత సంఘం: తరపున గోపాల్ రెడ్డి, అశోక్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, వినయ్ రెడ్డి, సమర్సామి రెడ్డి, ప్రదీప్ రెడ్డి పాల్గొన్నారు.శ్రీరామ్ యువత సంఘం నుండి శ్రీరామ్, సుదర్శన్, కిరణ్, యాదగిరి, నరేష్లు చురుకుగా పాల్గొనగా, హరిజన యువజన సంఘం తరపున జె. మహేశ్, సుదర్శన్, జె. భరత్, జె. నిరంజన్, జె. మధు, జె. శివ సేవలందించారు.రామ్ –సీత అసోసియేషన్ నుండి రాజేష్, సాయి, అంకిత్, రాహుల్ పాల్గొన్నారు. బాల గణేశ్ యువత సంఘం తరపున క్రాంతికుమార్, నవీన్కుమార్, తేజ, లోకేశ్, సంతోష్ పూజలు నిర్వహించారు.

# జనార్ధన్ రెడ్డి పాదయాత్రను జయప్రదం చేయండి

**ప్రజాసమస్యలపై పోరాటం.. మాదారం నుంచి ఊర్కొండ వరకు పాదయాత్ర**

**మాదారం నుంచి రాచాలపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టాలి**

**బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి**



కల్వకుర్తి ఊర్కొండ సెప్టెంబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:– ఊర్కొండ మండలంలోని మాదారం గ్రామం నుంచి ఊర్కొండ మండల0 వరకు బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి పాదయాత్రను చేపట్టారు. ఈ పాదయాత్రకు సంఘీభావంగా జాతీయ మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి రానున్నాడు.మాదారం నుంచి రాచాలపల్లి వరకు బీటీ రోడ్డు మంజూరు అయినా పనులు చేపట్టకపోవడంతో పనుల మీద మండలానికి వెళ్లేవారికి రాకపోకలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావిస్తున్న బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి రోడ్డు పనులు తక్షణమే మాదారం నుండి రాచాలపల్లి వరకు చేపట్టాలని, 3 సెప్టెంబర్ 2025 (బుధవారం) ఉదయం 10 గంటల కు మాదారం నుండి ఊర్కొండ మండలం వరకు పాదయాత్ర చేపట్టానన్నారు. కావున నాయకులు,కార్యకర్తలు వివిధ గ్రామస్థులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవతం చేయగలరని కోరారు.



## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తికి ఆర్దిక సహాయం

**- మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్**

కల్వకుర్తి సెప్టెంబర్ 1 వార్త మిర్రర్ ప్రతినిధి:–కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో కొత్తొల్ల చెన్నయ్య శనివారం సాయంత్రం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయాలయ్యాయి. ఈ విషయాన్ని తెలుసుకొని మాజీ ఎంపీపీ కొండూరు గోవర్ధన్ గాయపడిన వ్యక్తిని పరామర్శించి ధైర్యంగా ఉండాలని హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం తన వంతుగా తక్షణ సహాయంగా రూ”5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఆయన వెంట మాజీ మార్కెట్ చైర్మన్ బాలయ్య పెరుమళ్ళ విజయ్ పెరుమాళ్ళ సురేష్ కొత్తోల పరశురామ్ లు తదితరులు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్న నేతి కార్ సురేష్ లాల్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 1... లాలాపేట్ వినోబా నగర్ కమ్యూనిటీ హాల్లో నిర్వహించిన గణేష్ ఉత్సవాల సందర్భంగా సురేష్ లాల్ నేతికర్ సభ్యుడు ఆర్టీఏ రవాణా తెలంగాణ ప్రభుత్వం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు నరేష్ రోషన్, విశాల్, విరాట్ తో పాటు పలువురు పాల్గొన్నారు.




## అల్లీపూర్ లో వినాయకునికి 56 రకాల నైవేద్యాలు (భోగాలు)

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 1 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలోని శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో మహిళలచే వినాయకునికి 56 రకాల నైవేద్యాలు (భోగాలు) కార్యక్రమం స్థానిక శివాలయంలో అర్చకులు విక్రమ్ చే ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పోతు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్, కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణం, సంయుక్త కార్యదర్శి అనుమల్ల మల్లేశం, పద్మశాలి సంఘ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## బాలగంగాధర్ తిలక్ అసోసియేషన్ గణనాధుని దర్శించుకున్న మేకల సారంగపాణి

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ సెప్టెంబర్ 1: సికింద్రాబాద్ నియోజకవర్గం మెట్టుగూడలోని శ్రీ బాలగంగాధర్ తిలక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి నాయకులు కార్యకర్తలతో కలిసి దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు దేవుడు కుమార్, హనుమంతు, శ్రీనివాస్ కుమార్, అసోసియేషన్ సభ్యులు రవికిషోర్, అనిల్, రాజేష్, ముధిరాజ్, సునీల్, రోహిత్ నగేష్. రోషన్.చందు,బాల.శశాంక్,యోగి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేకల సారంగపాణి గణనాధుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం మండప నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు.